epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 297 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 05, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

### ఆ లెక్కల్లో ఒక్కటి తగ్గినా
# కాళ్లు మొక్కి తప్పుకుంటాను

## రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- కేసీఆర్, మోదీలు చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్
- తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం
- వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం
- ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి
- మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనకు చరమగీతం పాడామన్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నారని, పాలన నిలకడగా సాగుతోందని వ్యాఖ్య

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ గణాంకాలపై చర్చకు ఎవరైనా రావొచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎవరైనా చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల సంఖ్యలో ఒక్కటి తగ్గినా తాను కాళ్ళు మొక్కి పదవి నుండి తప్పుకుంటానని అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక

తరువాయి 2లో






2లో

## నౌకాదళ చరిత్రలో నారీశక్తి..
## తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా ఆస్థా పూనియా

- భారత నౌకాదళంలో ఫైటర్ పైలట్‌గా శిక్షణ పొందిన తొలి మహిళగా ఆస్థా పూనియా
- ఐఎన్ఎస్ డేగాలో విజయవంతంగా శిక్షణ పూర్తి
- ప్రతిష్ఠాత్మక 'వింగ్స్ ఆఫ్ గోల్డ్' పురస్కారం స్వీకరణ
- లింగ సమానత్వం దిశగా భారత నేవీ కీలక ముందడుగు
- 'నారీశక్తి'ని ప్రోత్సహించడంలో మరో మైలురాయి

## పుణేలో 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన కేంద్ర హోంమంత్రి

- పూణెలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మాట్లాడిన అమిత్ షా
- 'ఆపరేషన్ సిందూర్'తో దేశ సత్తా చాటామన్న హోంమంత్రి
- పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాక్ ఉగ్రశిబిరాల ధ్వంసం

2లో



### పుతిన్‌తో ట్రంప్ చర్చలు..
# గంటల వ్యవధిలోనే కీవ్‌పై రష్యా భీకర దాడి

- పుతిన్‌తో ట్రంప్ చర్చలు జరిపిన మరుసటి రోజే ఉక్రెయిన్‌పై రష్యా దాడి
- 539 డ్రోన్లు, 11 క్షిపణులతో విరుచుకుపడిన మాస్కో సేనలు
- కీవ్‌లోని పోలండ్ దౌత్య కార్యాలయానికి స్వల్ప నష్టం
- 8 ప్రాంతాల్లో విధ్వంసం, 40 అపార్ట్‌మెంట్లు ధ్వంసం

2లో



### బొగ్గు, గనుల రంగాల్లో
# పర్యావరణహిత విధానాలు

## చదువు మానేసి ఎవరూ ఇంట్లో ఉండకూడదని మంత్రి లోకేశ్ ఆదేశం

- సుస్థిర మైనింగ్‌తో 100 కోట్ల టన్నులకు బొగ్గు ఉత్పత్తి..
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2లో

### భూ సమస్యలపై చంద్రబాబు ఆగ్రహం..
# రెవెన్యూ శాఖ పనితీరుపై అసంతృప్తి

## రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

- రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం
- గత ప్రభుత్వం వల్లే భూ వివాదాలు పెరిగాయని విమర్శ
- తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీల పెండింగ్‌పై సీరియస్
- శాఖలో భారీ మార్పులు, టెక్నాలజీ వాడకంపై దృష్టి

రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ సమ స్యల పరిష్కారంలో జాప్యం జరుగుతుండటంపై అధికారుల తీరును ఆయన తప్పుబట్టారు. శుక్రవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. శాఖ పనితీరు పట్ల సీఎం ఏమాత్రం సంతృప్తిగా లేరని సమాచారం.

తరువాయి 2లో



## పది తర్వాత చదువు ఆపొద్దు...
# ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఏ ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా, ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఇంటర్మీడియట్ విద్యపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, “పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఎక్కడ, ఏ కోర్సులో ప్రవేశం పొందారో కచ్చితంగా ట్రాక్ చేయాలి. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖతో సమన్వయం చేసుకుని పక్కాగా వివరాలు నమోదు చేయాలి” అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని అధికారులు మంత్రికి వివరించారు. యూడైస్ నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించేలక్ష్యంతో ఆగస్టు 7వతేదీనుంచి ‘అక్షర ఆంధ్ర’ (ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఈ సమావేశంలో తెలిపారు. అదేవిధంగా, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇబ్బందులు లేకుండా, వారికి భాషా సబ్జెక్టుల మార్కులను మిగిలిన సబ్జెక్టుల మార్కుల సగటుగా పరిగణించాలని మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, సమగ్రశిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై చంద్రబాబు ఆగ్రహం..
# రెవెన్యూ శాఖ పనితీరుపై అసంతృప్తి

(మొదటిపేజీ తరువాయి)

గత పాలకుల వైఫల్యాల కారణంగానే రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో భూ వివాదాలు, సర్వే సమస్యలు తీవ్రమయ్యాయని చంద్రబాబు ధ్వజమెత్తారు. తహసీల్దార్ కార్యాలయాల్లో వేల సంఖ్యలో అర్జీలు పరిష్కారానికి నోచుకోకుండా పేరుకుపోవడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత రావాలంటే భూ సమస్యలను వేగంగా పరిష్కరించడం, సేవలను సులభతరం చేయడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.మహానాడులో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోగా భూ సమస్యలను పరిష్కరించి తీరుతామని ఈ సందర్భంగా చంద్రబాబు పునరుద్ఘాటించారు. కేవలం పైపైన మార్పులు కాకుండా, క్షేత్రస్థాయి నుంచి రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళన చేస్తే తప్ప ఫలితాలు రావని ఆయన భావిస్తున్నారు. సిబ్బంది కొరత, పనిభారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూనే, రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ సమీక్ష అనంతరం భూ సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది.

## పుతిన్‌తో ట్రంప్ చర్చలు..
# గంటల వ్యవధిలోనే కీవ్‌పై రష్యా భీకర దాడి

ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య యుద్ధ నివారణపై సుదీర్ఘ చర్చలు జరిగిన గంటల వ్యవధిలోనే మాస్కో సేనలు దాడులకు దిగడం కలకలం రేపింది. శుక్రవారం నాడు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు పలు నగరాలపై రష్యా డ్రోన్లు, క్షిపణులతో భీకర దాడికి పాల్పడింది. ఈ దాడుల్లో భాగంగా మొత్తం 539 డ్రోన్లు, 11 క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. కీవ్‌లో జరిగిన దాడిలో పోలండ్ దౌత్య కార్యాలయ భవనం దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు. దాడుల సమయంలో బాంబుల నుంచి రక్షించుకోవడానికి స్థానిక ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రష్యా దాడుల కారణంగా ఉక్రెయిన్‌లోని మొత్తం 8 ప్రాంతాల్లో తీవ్ర విధ్వంసం జరిగినట్లు కీవ్ ప్రభుత్వం పేర్కొంది. ఈ దాడుల్లో సుమారు 40 అపార్ట్‌మెంట్లు, పలు పాఠశాలలు ధ్వంసమయ్యాయని తెలిపింది. అదేవిధంగా రైల్వే మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని వెల్లడించింది. రైల్వే ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థకు నష్టం వాటిల్లడంతో పలు రైళ్లను వేరే మార్గాల్లో మళ్లించినట్లు ఉక్రెయిన్ రైల్వే శాఖ ఒక ప్రకటనలో వివరించింది.

## నౌకాదళ చరిత్రలో నారీశక్తి..
## తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా ఆస్థా పూనియా

భారత నౌకాదళ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం లిఖితమైంది. సబ్ లెఫ్టినెంట్ ఆస్థా పూనియా, నేవీ ఫైటర్ పైలట్ గా శిక్షణ పొందిన మొట్టమొదటి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. లింగ సమానత్వం దిశగా నౌకాదళం వేసిన ఈ కీలక అడుగు, భవిష్యత్తులో మరింత మంది మహిళలు సాయుధ దళాల్లో ఉన్నత బాధ్యతలు చేపట్టేందుకు స్ఫూర్తినివ్వనుంది. ఐఎన్ఎస్ డేగాలో జులై 3న జరిగిన సెకండ్ బేసిక్ హాక్ కన్వర్షన్ కోర్సు స్నాతకోత్సవంలో ఆస్థా పూనియా ఈ అరుదైన ఘనతను సాధించారు. ఈ కార్యక్రమంలో ఆమె, లెఫ్టినెంట్ అతుల్ కుమార్ ధుల్‌తో కలిసి ఏసీఎన్ఎస్ (ఎయిర్), రియర్ అడ్మిరల్ జనక్ బేవలీ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ‘వింగ్స్ ఆఫ్ గోల్డ్’ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విషయాన్ని భారత నౌకాదళం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇప్పటికే మహిళా అధికారులు పైలట్లుగా, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్లుగా హెలికాప్టర్లు, నిఘా విమానాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే, అత్యంత కీలకమైన ఫైటర్ స్ట్రీమ్‌లోకి ఓ మహిళా పైలట్‌ను తీసుకోవడం ఇదే ప్రథమం. ‘నారీశక్తి’ని ప్రోత్సహిస్తూ, నౌకాదళ వైమానిక విభాగంలో (నేవల్ ఏవియేషన్) మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలనే నిబద్ధతకు ఈ చారిత్రక ఘట్టం నిదర్శనమని నేవీ పేర్కొంది. ఆస్థా పూనియా విజయం అడ్డంకులను అధిగమించి, ఓ నూతన శకానికి నాంది పలికిందని ప్రశంసించింది.

# ఆ లెక్కల్లో ఒక్కటి తగ్గినా
# కాళ్లు మొక్కి తప్పుకుంటాను

న్యాయ సమరభేరి’ సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ 100 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఒక్క స్థానం తగ్గినా దానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దికాలమే ఉంటుందని విమర్శించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీ నాయకులంతా ఐక్యంగా ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కేవరకు తాను విశ్రమించబోనని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 18 నెలల్లోనే రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ తాము 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు. రైతు భరోసా విషయంలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఆశించారని, కానీ వారి ఆశలు నెరవేరలేదని అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనను కూల్చివేసి, ప్రతి హృదయాన్ని స్పృశిస్తూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

## పుణేలో ‘ఆపరేషన్ సిందూర్‘ను గుర్తుచేసిన కేంద్ర హోంమంత్రి

- **దేశ రక్షణలో ప్రభుత్వ నిబద్ధతకు ఇదే నిదర్శనమని వ్యాఖ్య**
- **పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అమిత్ షా**
- **శివాజీ, పీష్వాల వల్లే భారత నిర్మాణం నిలిచిందని ప్రశంస**

దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు ఎంత నిబద్ధతతో ఉన్నాయో చెప్పడానికి ‘ఆపరేషన్ సిందూర్‘ ఒక గొప్ప ఉదాహరణ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను మన సైన్యం ధ్వంసం చేసిందని ఆయన గుర్తు చేశారు. పూణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సైనిక నాయకత్వాన్ని తీర్చిదిద్దే ఎన్‌డీఏ ప్రాంగణంలో పీష్వా బాజీరావ్ స్మారకాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సముచితమని అభిప్రాయపడ్డారు. “భారత స్వాతంత్ర్య సంగ్రామం ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో ప్రారంభమైంది. ఆ పోరాట స్ఫూర్తిని పీష్వాలు మరో వందేళ్లపాటు ముందుకు నడిపించారు. వారు లేకపోయి ఉంటే మన దేశ ప్రాథమిక స్వరూపం నిలిచిపోయేదే కాదు” అని అమిత్ షా పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులోనే బాజీరావ్ ఎవరూ సాధించలేని విధంగా చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా నగరంలో జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్‌ను కూడా ప్రారంభించారు.

# బొగ్గు, గనుల రంగాల్లో పర్యావరణహిత విధానాలు

హైదరాబాద్: దేశంలో బొగ్గు, గనుల రంగాల్లో గత 11ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని.. సుస్థిర మైనింగ్, పర్యావరణహిత, పారదర్శక విధానాల ద్వారా కనీవినీ ఎరుగనిరీతిలో దేశీయ అవసరాల కోసం బొగ్గు ఉత్పత్తిని 100 కోట్ల టన్నులకు పెంచామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్‌సిటీలో ‘పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్’పై అంతర్జాతీయ సదస్సు జరిగింది. కేంద్ర గనులశాఖ కార్యదర్శి బీఎల్ కాంతారావు, అదనపు కార్యదర్శి రూపీందర్ బ్రార్, బొగ్గు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మారేపల్లి వెంకటేశ్వర్లు, కోల్ ఇండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. “వికసిత్ భారత్‌లో భాగంగా దేశంలోని వివిధ ఖనిజ పరిశ్రమలు తమ ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పర్యావరణం, ప్రజల పట్ల బాధ్యతాయుతంగా మైనింగ్



ప్రక్రియను నిర్వహించాలి. అవసరాలకు తగినంత బొగ్గు, అల్యూమినియం, రాగి తదితర ఖనిజాలను ఉత్పత్తిచేసి.. ఈ రంగాల్లో దేశాన్ని స్వయంసమృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉంది. గనులను ప్రారంభించడంతోపాటు అవి నడుస్తున్నప్పుడు, మూతపడినప్పుడు కూడా పర్యావరణానికి, ప్రజలకు నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలి. తమిళనాడులో కొన్ని గనులు ఈ విషయంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. మూసివేసిన గనులద్వారా స్థానికులకు తాగు, సాగునీరు అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించారు. కోల్, లైమ్‌స్టోన్, ఐరన్‌ఓర్ వంటి ఖనిజాల అన్వేషణ పూర్తయిన తర్వాత శాస్త్రీయ పద్ధతుల్లో గనులను మూసివేయాలి. కొన్నిచోట్ల మైనింగ్ పూర్తయిన భూముల్లో మత్స్యసంపదను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వపరంగా ఇప్పటివరకు 143 ప్రాజెక్టులను మైనింగ్ పూర్తయిన అనంతరం మూసివేశారు. వీటిని మైనింగ్ క్లోజర్ యాక్టివిటీగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది” అని పేర్కొన్నారు. కేంద్ర గనులశాఖ కార్యదర్శి కాంతారావు మాట్లాడుతూ గనులను మూసివేసే క్రమంలో.. వాటిలో ఉపాధి కోల్పోయినవారికి కూడా మేలుచేసే విధానాలపై ఆలోచిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ పర్యావరణహితమైన ఇన్‌పిట్ క్రషర్, డ్రాగ్‌లైన్, లాంగ్‌వాల్ వంటి మైనింగ్ సాంకేతికతలను అందిపుచ్చుకుంటోందని సీఎండీ బలరాం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సదస్సులో పర్యావరణ, ప్రజాహిత మైనింగ్ ప్రక్రియ విషయాలను వివరిస్తూ రూపొందించిన మిషన్ గ్రీన్, రిక్లెయిమ్ పుస్తకాలను ఆవిష్కరించారు. అన్వేషణ విభాగం కోసం సింగిల్‌విండో విధానాన్ని అమలుచేస్తూ రూపొందించిన పోర్టల్‌ను ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బొగ్గు గనులను మూసివేసిన తర్వాత పచ్చదనం పెంపొందించిన వీడియోలను ప్రదర్శించారు. ప్రభుత్వ రంగ మైనింగ్ కంపెనీలు, అంతర్జాతీయ మైనింగ్ సంస్థల నుంచి 8 దేశాలకు చెందిన 300 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు.

## కరీంనగర్‌లో ‘పది’ విద్యార్థులకు
# 20వేల సైకిళ్లు పంపిణీ: బండి సంజయ్



కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పదో తరగతి విద్యార్థులకు 20వేల సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడించారు. తన పుట్టిన రోజు(జులై 11న)కు ముందే జులై 8 లేదా 9 తేదీల్లో వీటి పంపిణీని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీకానుకగా సైకిళ్లను ఇవ్వనున్నట్లు ‘ఎక్స్’లో తెలిపారు. జిల్లాల వారీగా కరీంనగర్‌లో 3,096 మంది విద్యార్థులకు, రాజన్న సిరిసిల్లలో 3,841మంది, జగిత్యాలలో 1,137మంది, సిద్ధిపేటలో 783 మంది, హనుకొండలో 491మందికి చొప్పున మొత్తంగా 9,348 మంది విద్యార్థులకు ఈ సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదనంగా కరీంనగర్ కార్పొరేషన్‌లోని 66 డివిజన్లలో 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయాలని ప్లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో పాటు అన్ని మండలాల్లో 100 చొప్పున; హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల్లో వార్డుకు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు సంజయ్ పేర్కొన్నారు. తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని గ్రామ పంచాయతీల్లోనూ 10 నుంచి 25 సైకిళ్లను పంపిణీ చేస్తామన్నారు. ఒక్కో సైకిల్ ధర రూ.4వేలు కాగా.. ఇప్పటికే 5వేల సైకిళ్లు వచ్చాయని, వీటిపై ప్రధాని మోదీ ఫొటో ఉంటుందని పేర్కొన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక





## కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా అసెంబ్లీ మెంబర్ లాంజ్ లో ఘనంగా నివాళులు

* **స్పీకర్, శాసన మండలి చైర్మెన్ గడ్డం ప్రసాద్ కుమార్, గుత్తా సుఖేందర్ రెడ్డి**

హైదరాబాద్ జులై 4(సమయం న్యూస్) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య గారి జయంతి సందర్భంగా శాసనసభ మెంబర్స్ లాంజ్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, రాష్ట్ర మంత్రులు శ్రీ జి. వివేక్



వెంకటస్వామి గారు, శ్రీ అడ్లూరి లక్ష్మణ్ గారు, శాసనమండలి ప్రతిపక్ష నేత సి. మధుసూదనాచారి గారు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు మరియు లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అధికారులు అనంతరం తెలంగాణ తొలి సాయుధ పోరాట రైతాంగ వీరుడు శ్రీ దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు.



## సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల

జిన్నారం, జూలై 4, సమయం న్యూస్ : సిఐటియు ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ను శుక్రవారం సిఐటియు నాయకులు విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా కాజిపల్లి పారిశ్రామికవాడలోని టిఐడిసి పరిశ్రమ వద్ద, బొంతపల్లి పారిశ్రామిక వాడలోని న్యూల్యాండ్ లాబరేటరీ పరిశ్రమ వద్ద ఈనెల 9న జరిగే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా జరిగే సమ్మె గురించి ప్రచార నిమిత్తం వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ సమ్మెను విజయవంతం చేయవలసిన బాధ్యత కార్మిక లోకం పై ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్నా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఐడిసి పరిశ్రమ సిఐటియు నాయకులు, న్యూల్యాండ్ పరిశ్రమ సిఐటియు నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు




## బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

జిన్నారం (గుమ్మడిదల), జూలై 4, సమయం న్యూస్ : హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ గ్రామ, మండల స్థాయి నాయకుల ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభకు జిన్నారం, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ, ఈ సభ రాష్ట్రానికి దిశా నిర్దేశంగా మారుతుందని వారన్నారు . ఈ సభ ద్వారా నాయకుల్లో, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడి రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంక మోగించడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపిపి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, నర్సింగ్ రావు, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాజు గౌడ్, నరేందర్ గౌడ్, సీతారాం సింగ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

జిన్నారం, జూలై 4, సమయం న్యూస్ : ఉన్నత విద్యతోనే విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ శంకుస్థాపన పనులకు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని రకాల వసతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను



అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రుల కలలను నిజం చేయడానికి కష్టపడి చదువుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాలవికాస్ ఫౌండేషన్ ఎసిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, మోల్డ్ టెక్ పరిశ్రమ ప్రతినిధులు, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇవ్వరా.. ఇందిరమ్మ ఇండ్లు

* **15 యేండ్లుగా రేకుల షెడ్డులోనే నివాసం..**
* **అసలైన నిరుపేదలకు అన్యాయం..**

రాయపోల్, జూలై 4: కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా కనీసం గూడులేని నిరుపేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను కేటాయించి, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున మొదటి విడుతలో మంజూరు చేశారు. గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇండ్లు లేని నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వేలు నిర్వహించి దరఖాస్తుదారుల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయించాలి. ఇదిలా ఉండగా రాయపోల్ మండలంలో టెంకంపేట గ్రామంలో మొదటి విడతలో 10 ఇండ్లు మంజూరు అయ్యాయి. ఆ పది ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి నిజమైన అర్హులకు ఇండ్లు కేటాయించాల్సి ఉండే కానీ గత 15 సంవత్సరాలుగా రేకుల షెడ్డు వేసుకొని





దానికి టార్పాలీన్ కవర్ కప్పుకొని ఎండకు, వానకు తడుచుకుంటూ బిక్కుబిక్కుమంటూ నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడం శోచనీయం. టెంకంపేట గ్రామానికి చెందిన పిట్ల ఆంజనేయులు, ఎక్కాల స్వామి ఈ రెండు కుటుంబాలు నిజమైన అర్హులు అయినప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల అర్హత లిస్టులో వీళ్ళ పేర్లు రాకపోవడం బాధాకరం. పిట్ల ఆంజనేయులు మతిస్థిమితం లేకుండా గ్రామంలో తిరుగుతుంటాడు. అతని భార్య గతంలోనే మృతి చెందింది. వీరి కుమారుడు రజినీకాంత్, కోడలు మౌనిక ముగ్గురు ఇదే రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రేకులు రంధ్రాలు పడి వర్షం నీరు ఇంట్లోకి వస్తుంది. అలాగే ఎక్కాల స్వామి కుటుంబ నేపథ్యం కూడా ఇలాంటి పరిస్థితి గ్రామంలో కూలీ నాలి చేసుకుంటూ జీవం సాగిస్తున్నారు. స్వామి భార్య ఇద్దరు పిల్లలతో రేకుల షెడ్డులోనే నివాసం ఉంటున్నారు. గ్రామంలో ఇలాంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తే కనీసం వారికి గూడు కల్పించిన వారవుతారు. అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇలాంటి కుటుంబాలు కనిపించకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. వీరు అర్హులు కాదా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. కాబట్టి అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్పందించి ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటా యించాలని బాధితులు గ్రామస్తులు, కోరుతున్నారు. ఇదే విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శశిని వివరణ కోరగా గ్రామం నుంచి మొదటి విడతలో 14 మందిని లబ్ధిదారులను ఎంపిక చేసి 10 మందికి ఇల్లు మంజూరు అయ్యాయి. మరో నాలుగు పెండింగ్ లో ఉన్నాయి. పెండింగ్ లో ఉన్న లిస్టులో ఆంజనేయులు పేరు ఉంది. అలాగే ఎక్కాల మల్లేశం ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోలేదు. కాబట్టే ఆయనకు మంజూరు కాలేదు. దరఖాస్తు చేసుకుంటే రెండో విడతలో కృషి చేస్తాం.

## సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కలశాలలను సందర్శించిన కలెక్టర్ మౌలిక సదుపాయాల పరిశీలన





మహబూబ్ నగర్, జూలై4 (సమయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లాలో ఉన్న పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను సందర్శించి రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, బాలుర, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఆమె ప్రత్యక్షంగా సందర్శించి ఆయా పాఠశాలలు, కళాశాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా జిల్లా కేంద్రం లో రాజేంద్ర నగర్ లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల 1, సరోజినీ రాములమ్మ కాలేజి ఆఫ్ ఫార్మసీ కాంపౌండ్, శేషాద్రి నగర్ లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల 1, తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల 3, న్యూ టౌన్ లోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల 2, హీరా మోడల్ స్కూల్ కిస్టియన్ పల్లి భవనం లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల జూనియర్ కళాశాల 3, దేవరకద్ర మండలం చౌదర్ పల్లి లోని SVITS ఇంజినీరింగ్ కళాశాల భవనం లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల 2, తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల జూనియర్ కళాశాల(జడ్చర్ల) 1, దేవరకద్ర లోని ఎస్.బి. ఐ బ్యాంక్ పక్కన ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల 2, దేవరకద్ర మండలం చౌదర్ పల్లి గ్రామంలో SVITS ఇంజినీరింగ్ కళాశాల భవనం లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను, దేవరకద్ర మండలం అమ్మాపూర్ రోడ్డులో మహాత్మా జ్యోతి బా పూలే బాలుర గురుకుల పాఠశాల, (సి.సి కుంట) ను, మహబూబ్ నగర్ మండలం లోని ధర్నా పూర్ లో ఆల్ మదీనా కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ భవనం లో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళాశాలను, మహబూబ్ నగర్ రూరల్ మండలం లోని రామిరెడ్డి గూడెం గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను, జిల్లా కలెక్టర్ సందర్శించి మౌలిక సదుపాయాలు పరిశీలించి తెలుసుకున్నారు. గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రం లో జె పి ఎన్. ఈ ఎస్ భవనం, క్రిస్టియన్ పల్లి లో తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల 1, తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కలశాల 2, తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల 3 ను సందర్శించి మౌలిక వసతులు తెలుసుకున్నారు. కాగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మంజూరు సంఖ్య, ఎంత మంది చదువుతున్నారు. గత 5 సంవత్సరాలలో అత్యధికంగా ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలు, అవసరమైన అదనపు బ్లాకులు, విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, డ్యూయల్ డేస్కులు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మంచాలు, తదితర అవసరాలను అడిగి వివరాలు సేకరించారు. ఈ వివరాలన్నీ కూడా ప్రభుత్వం నిర్దేశించిన ప్రోపార్మాలో మౌలిక వసతుల సదుపాయాలు జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ప్రభుత్వం కు పంపనున్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరా చారి, ఆయా పాఠశాలల/ కళాశాలల ప్రిన్సిపల్స్ తో పాటు, డి.సి.ఓ లు అన్నారూ.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక


# రెసిడెన్షియల్, కళాశాలల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

*** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జూలై 4(సమయం న్యూస్) : తూఫ్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ (గర్ల్స్),వెల్దుర్తి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల పాఠశాలను, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను . శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల, కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెటరీ, స్టోర్ రూంలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ,





స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

రాయపోల్,జూలై 4 తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి వేడుకలు రాయపోల్ మండలం వీరనగర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన,దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసి అమరుడయ్యారన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఎగసిపడిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్కాల శివయ్య, నాగరాజు, కనకయ్య, మైపాల్, రాజు, బుదయ్య మల్లేశం, యాదయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువుల నిల్వలు

- **కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
- **ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ**
- **తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల సందర్శన**
- **మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని అధికారులకు మందలింపు**



నిజామాబాద్, జూలై 04 (సమయం న్యూస్) జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన మదనపల్లి గ్రామ రైతు పి.ప్రభాకర్ ను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువుల అందుతున్నాయా అని ప్రశ్నించారు. తనకు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ లో సన్న రకం వరి ధాన్యం సాగు చేస్తున్నానని రైతు తెలిపారు. అవసరానికి సరిపడా పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు ఎవరు కూడా యూరియా సహా ఇతర ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తి స్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. అంతకుముందు కలెక్టర్ మాక్లూర్ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ, ఆన్లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించి, తహసీల్దార్ శేఖర్ కు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదం తదితర అంశాల గురించి వాకబు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ జరిపించాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డిని ఆదేశించారు. చిన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 35 ఇళ్లను మంజూరు చేయగా, 16 మార్కింగ్ చేశామని, వాటిలో 4 బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. మంజూరీ పొందిన లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ సూచించారు. కాగా, అమ్రాద్ తండా కాలువ గట్టు మీద వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ వన మహోత్సవం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంటే, క్షేత్ర స్థాయిలో నిర్వహణను సరిగా పట్టించుకోకపోతే ఎలా అని సంబంధిత అధికారులను మందలించారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలి..

*** రాయపోల్ ఎంపీడీఓ బాలయ్య..**

రాయపోల్, జులై 4 : రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేసిందని మండల పరిధిలోని లబ్ధిదారులందరూ తొం దరగా ఇంటి నిర్మాణం చేపట్టాలని రాయపోలు ఎంపీడీవో బాలయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత ఇంటిని నిర్మిస్తుందన్నారు. రాయపోల్ మండల వ్యాప్తంగా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నాలుగు విడుతలలో 5 లక్షల రూపాయలు అందజేస్తుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నాలుగు వందల నుంచి ఆరు వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలన్నారు. కాబట్టి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

**– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జూలై 4 (సమయం న్యూస్) : జిల్లాలోని మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ (DLC) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ, ఆర్అండ్బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించగా, అందులో 9 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన 7 ప్రాజెక్టుల విషయంపై డాక్యుమెంటేషన్, నివేదికలు పూర్తి చేయాల్సిన కారణంగా పరిశీలనను వాయిదా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ చట్టాలను పాటిస్తూ గ్రామాల మధ్య రహదారి కనెక్టివిటీ, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాజెక్టులు చేపట్టే ముందు పరివేశ్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతులకు సంబంధిత శాఖలు దరఖాస్తు చేయాలని, అవసరమైన మ్యాపులు, డీపీఆర్లు సమగ్రంగా సమర్పించాలని సూచించారు. అలాగే కడెం మండలం మైసం పెట్ గ్రామాన్ని పునరావాస గ్రామంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు



తెలిపారు. ప్రతి కుటుంబానికి మని ప్యాకేజ్, అటవీ హక్కుల చట్టం కింద సాగు భూములకు పట్టాలు అందించే ప్రక్రియను ప్రారంభించామని పేర్కొన్నారు. పునరావాస గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ అధికారులు నాగిని భాను, రేవంత్ చంద్ర, ఆర్డీవో రత్న కల్యాణి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఏడీ ఎస్ఎల్ఆర్ సుదర్శన్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

హైదరాబాద్, జులై 04 (సమయం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే మొదటగా గుర్తొచ్చేది తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి, విముక్తి కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాటం మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ లు అనురాగ్ జయంతి, రఘు ప్రసాద్, గీతా రాధిక, వేణుగోపాల్, సి.ఈ రత్నాకర్, చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ

**– నక్షత్ర హాస్పటల్ లో మెడికల్ సర్వీసుల పై ఆరా**

ఆదిలాబాద్ జులై 4(సమయం న్యూస్) : జిల్లా కేంద్రం లోని నక్షత్ర హాస్పటల్ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సా విధానాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాల పై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు, చార్జెస్ బోర్డులు, కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ వ్యవస్థ స్కానింగ్, డయాగ్నస్టిక్ సర్వీసుల ప్రమాణాలు, ఆరోగ్య శ్రీ, ఇతర ఆరోగ్య బీమా సేవలు, డ్రగ్స్ రిజిష్టర్ మెడికల్ నిల్వల నిర్వహణ, రిజిస్టర్లు పరిశీలించారు. కలెక్టర్ ఆసుపత్రికి విచ్చేసిన రోగులతో స్వయంగా మాట్లాడి, వారు పొందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఆసుపత్రుల భాద్యతను గుర్తుచేసే విధంగా, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా సేవలందించాలని



ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని లోపాలను గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రి యాజమాన్యానికి తగిన సూచనలు చేశారు. హాస్పిటల్ యందు కార్డియాక్ కన్సల్టెంట్ డాక్టర్ పేరును డీఎంహెచ్వో ఆఫీసులో రిజిస్టర్ చేయనందుకు నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్ఓ కి ఆదేశం ఇవ్వడం జరిగింది. విసిటింగ్ డాక్టర్స్ పేరుని విధిగా డిఎంహెచ్ఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించార.

*** రోగులకు సంబంధించిన బిల్లు ను ప్రింటేడ్ కాపీలో ఇవ్వాలని సూచించారు.**

రేట్ చాట్ ను స్పష్టంగా రెండు భాషలో పేషెంట్ కి స్పష్టంగా కనబడేటట్టు ప్రదర్శించాలని, రేట్ చాట్ కంటే అధిక బిల్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ కార్డు సేవల. ఇన్స్యూరెన్స్ పై పూర్తిగా రోగికి, వాళ్ళకి సంబంధించిన వారికి అవగాహన కలిగించాలని సూచించారు. స్కానింగ్ సర్వీసులకు సంబంధించిన అధికారిక సర్టిఫికేట్లు, లింగ నిర్ధారణ నిషేధం బోర్డు ప్రదర్శించాలని సూచించడం జరిగింది, మెడికల్ షాప్ ను తనిఖీ చేసి లైసెన్స్ కలిగిన ఫార్మాసిస్ట్ పని చేయాలని, షెడ్యూల్ X క్యాటగిరికి సంబందించిన మందులకు లైసెన్స్ లేదని, షెడ్యూల్ H 1 రిజిష్టర్ మెయింటైన్ చేయక పోవడం, తదితర పరిశీలనలో ఈ లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ యాక్ట్ కి విరుద్ధంగా ప్రవర్తించే హాస్పిటల్స్ పై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

*** ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన వ్యక్తి నుండి సమాచారం తీసుకున్న కలెక్టర్**

అంతకుముందు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకున్న వ్యక్తితో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడారు. వైద్యసేవల విషయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఏవైనా అధిక ఫీజులు వసూలు చేశారా అనే ప్రశ్నకు, సదరు వ్యక్తి "అలాంటిదేమీ లేదని, వైద్య సేవలు మెరుగ్గా అందించారని" వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, శ్రీధర్, డాక్టర్ సందీప్ ఐత్వార్, డాక్టర్ శిల్ప, ఆరోగ్య శ్రీ టీమ్ లీడర్, తదితరులు ఉన్నారు.

epaper.samayamdaily.net
APTEL/2006/18267
తెలుగు దినపత్రిక

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలి

* **వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షలో కలెక్టర్ వెల్లడి**

నిజామాబాద్, జూలై 04(సమయం న్యూస్) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరులో స్పష్టమైన మార్పు రావాల్సిందేనని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. పీ.హెచ్.సీలు, సీ.హెచ్.సీలు,. హెల్త్ సబ్ సెంటర్ల వారీగా వాటి పనితీరును సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇదివరకటితో పోలిస్తే ప్రసవాల రేటు క్రమేణా తగ్గుతూ వస్తోందని అన్నారు. గర్భిణీ మహిళల వివరాల నమోదు పూర్తి స్థాయిలో జరగాలని, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఇటీవలి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా వెల్లడి అవుతోందని, అత్యవసరం అయితే తప్ప సిజేరియన్ చేయకూడదని, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా సాధారణ ప్రసవాల కోసం పూర్తి స్థాయిలో కృషి. చేయాలని హితవు పలికారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు చేస్తారని, మెరుగైన వైద్యం అందుతుందని ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా సంతృప్తికర సేవలు అందించాలని అన్నారు. సి.సెక్షన్ లు ఎక్కువగా జరుగుతున్న ప్రైవేటు నర్సింగ్ హోమ్ లు, ఆసుపత్రుల పై కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్యాధికారులు, ఆయా విభాగాల సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ సత్ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమం తప్పకుండా తాను ప్రగతిని సమీక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ నూటికి నూరు శాతం జరగాలని, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ, పనితీరు మెరుగు పరచుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల నూతన భవన నిర్మాణాల స్థితిగతులు, పనుల పురోగతి, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, సమకూర్చాల్సిన సదుపాయాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, వివిధ విభాగాల వైద్యాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.





## దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తిని యువత కొనసాగించాలి

సూర్యాపేట జూలై 4(సమయం న్యూస్) : దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలని బి సి సంక్షేమ అధికారి శ్రీనివాసనాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమ అధికారి శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య త్యాగానికి వెల కట్ట లేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టి జీ ఎన్ జీ ఓ ఎస్ సెక్రటరీ దున్న శ్యామ్, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించాలి

* **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
* **హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో ఆయిల్ పామ్ వంట సాగుపై ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ శాఖల అధికారులతో సమావేశం**

హనుమకొండ:జూలై4(సమయం న్యూస్)జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగులో రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు తీసుకోవాల్సిన చర్యలు, రైతులకు ప్రోత్సాహంపై ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఆయిల్ పామ్ పంట సాగు గురించిన వివరాలను ఉద్యాన శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను రైతులకు అధికారులు తెలియజేస్తూ జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగయ్యే విధంగా కృషి చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ పాం పంట సాగును వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ప్రోత్సహించాలన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న ఆయిల్ పాం స్కీం ఈ సంవత్సరంతో ముగుస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెరికల్చర్ లో ప్రగతి సాధించాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులతో ఈ సీజన్లో పంటల సాగు, పంటల నమోదు, రైతు బీమా, పీఎం కిసాన్ గురించి కలెక్టర్ సమీక్షించారు. సమావేశం అనంతరం ఉద్యాన శాఖకు సంబంధించిన బుక్ లెట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, సెరికల్చర్ అధికారులు సంజీవరావు, వెంకన్న, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, జూలై 4 (సమయం న్యూస్).: కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గది ని పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గురించిన వివరాలను తహసీల్దార్ భావు సింగ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐలతో రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్ధార్ ప్రణయ్ కుమార్, ఆర్ఐలు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

* **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జూలై 4(సమయం న్యూస్). : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ వివరాల నమోదు రిజిష్టర్, మందుల నిల్వ గది, కార్యాలయం గది, ల్యాబోరేటరీ గది, రికార్డు, ఇన్ పేషంట్ వార్డు ను తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ వార్డు లో చికిత్స పొందుతున్న మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది గర్భిణులు వస్తున్నారు, వైద్యులు, ఆశా కార్యకర్తలు గర్భిణుల గురించి పర్యవేక్షణ చేస్తున్నారా, పీహెచ్సీకి రెగ్యులర్ చెకప్ కి వస్తున్నారా అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి ఎలా నమోదు, ఇఔషదీ పోర్టల్ లో పీహెచ్సీకి కావాల్సిన మందుల ఎలా నమోదు చేస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇండెంట్ నమోదు ను ప్రత్యేకంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు వైద్య సేవలను అందు కునే విధంగా చూడాలని వైద్యులు సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేలా వైద్యులు సిబ్బంది ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, తదితరులు పాల్గొన్నారు.





## గవర్నర్ కొణిజేటి రోశయ్య ఘన నివాళి

మహబూబాబాద్ జులై 4 (సమయం న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య గారి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్అధికారిఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి

* **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

హనుమ కొండ జూలై4(సమయం న్యూస్) : జోనల్ డ్యూటీ మీట్ లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్ లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రోఫెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 15 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం31 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లాకు 17, ఖమ్మం 5పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్ ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ పోటీలను ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్,ప్రభాకర్‌రావు,బోనాల కిషన్, వరంగల్ ఏ.ఎస్పీ శుభంతో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## కాలేజీ అనుబంధ హాస్టల్లో డ్రగ్స్ కంట్రోల్ టీం తనిఖీలు

హనుమకొండ జూలై4(సమయం న్యూస్) : డ్రగ్స్ నియంత్రణలో భాగంగా వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు డ్రగ్ కంట్రోల్ విభాగం పోలీసులు శుక్రవారం కిట్స్, ఎస్. ఆర్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న హాస్టల్స్‌లో పోలీస్ శునకాలతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు హాస్టల్స్ బస చేసిన విద్యార్థులను బ్యాగ్‌లను తనిఖీ చేయడంతో పాటు వారి వ్యక్తిగత వివరాలను అడిగి తెలుసుకున్నారు.





## వడ్డేపల్లి లో చిరుతపులి సంచారం...

రాయపోల్, జూలై 4: రాయపోల్ మండలం వడ్డేపల్లి అటవీ ప్రాంతంలో మరోసారి చిరుత పులి సంచారం కలకలం రేపింది. గత రెండు నెలల క్రితం ఇదే ప్రదేశంలో చిరుత పులి సంచరించి రెండు కుక్కలపై దాడి చేసి చంపింది. శుక్రవారం సాయంత్రం మరోసారి వడ్డేపల్లి అడవి ప్రాంతంలో కనిపించడంతో ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లాలన్న భయాందోళన కు గురవుతున్నారు.అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతపులిని పట్టుకోవాలని కోరుతున్నారు.

## “ నేను 2017లో ఒక ప్రాపర్టీ కొన్నాను. .

* **అల్లు అరవింద్.**

జులై 4(సమయం న్యూస్) : కొన్నప్పుడు అందులో ఒక మైనర్ వాటాదారుడు ప్రాపర్టీ కొన్నాను. కొన్న తరువాత అతను ఈ డీ ప్రాబ్లెమ్ ఏదో వుంది.. అతను బ్యాంకు లోన్ తీసుకొని కట్టలేదు. అతనికి ఈడీ ఎంక్వయిరీ వుంది..ఆ ఈడీ ఎంక్వయిరీ లో అక్కడ బుక్స్ ఆఫ్ అకౌంట్స్లో నా పేరు ఉన్నపుడు నన్ను ఈ డి వచ్చి అడిగితే బాధ్యత గల సిటిజన్ గా వెళ్ళాలి.. నేను వెళ్ళి వివరణ ఇచ్చాను..అంతే దీనిని



మీడియా పెద్దగా చూపిస్తున్నారు.. వాళ్ళు ఎంక్వయిరీ అడిగితే వెళ్లాను.. అంతకు మించి ఏమీ లేదు”

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయపోల్,జులై4: విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని రాయపోల్ విద్యుత్ ఏ ఈ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 132కేవీ ముబారాస్పూర్ సభ్ స్టేషన్ మెయింటనెన్స్ లో బాగంగా రాయపోల్ మండల పరిధిలోగల గ్రామాలన్నింటికీ విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. గృహ,వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బాసర ఐఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

జిన్నారం, జూలై 4, సమయం న్యూస్ ; సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఐఐటీ బాసరకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనతో తెలియజేశారు. మోడల్ స్కూల్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన శాంతన ప్రసాద్, ఎం కార్తిక, వి మహేశ్వరి, ఎస్ ప్రణీత రెడ్డి, సంజన శ్రీ, రాఘవా లు ఎంపికైనట్లు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్



కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును ‘సామాజిక అన్యాయ సమర భేరి’గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, “50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?” అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్ లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

# రూ.1 కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు..

జనగాం జూలై4(సమయం న్యూస్) : శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతోసమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట సుందరీ కరణ పనులను రూ.1. 50 కోట్లతో చేపట్టమన్నారు. బతుకమ్మ కుంట (ధర్మోనికుంట) చుట్టూ పాదచారులకు పాత్ వే నిర్మాణంతోపాటు సేదతీరేందుకు బెంచీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునే పరికరాలు, బతుకమ్మ కుంట



చుట్టు గ్రిల్స్, గార్డెన్ లైటింగ్, బతుకమ్మ కుంట కట్టపై హైమాస్ లైటింగ్ ఏర్పాటు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం బతుకమ్మ కుంటలో బురద మట్టి పేరుకు పోవడం వలన దుర్గంధం రావడంతో రూ.10 లక్షలతో మొత్తం మట్టిని పూడిక తీత పనులు చేపట్టి తొలగించడం జరిగిందన్నారు. జనగామ బస్టాండ్ చౌరస్తా లో హనుమకొండ రోడ్డులోని డివైడర్ లో సూర్య నమస్కారాల 12 ఆకృతులతో శిల్పాలు బతుకమ్మ కుంట వద్ద సూర్యాపేట రోడ్డు కూడలి లో సీతాకోకచిలుక నమూనా శిల్పాలతో ఆర్ అండ్ బి చౌరస్తా వద్ద 12 అడుగుల ఎత్తుతో నమస్కారముద్ర జనగామ జిల్లాలోని హైదరాబాదు బైపాస్ రోడ్డు లో జిల్లా సుప్రసిద్ధులు వీరనారి శ్రీమతి చాకలి ఐలమ్మ, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు శ్రీ దొడ్డి కొమరయ్య స్మారక చిహ్నాల ఏర్పాటుతో పాటు వాటర్ ఫౌండేషన్ ఏర్పాటు పనులు కూడా పురోగతిలో ఉన్నాయన్నారు హనుమకొండ బైపాస్ రోడ్ లో పట్టణానికి ఆకర్షనీయమైన ప్రవేశ ద్వారము (ఆర్చ్) ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం “ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం” ప్రారంభం

* **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **ప్రాజెక్టు శక్తి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, జూలై4: (సమయం న్యూస్): విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం “ఆత్మీయతా అభివృద్ధి కార్య క్రమం” ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో ప్రాజెక్టు శక్తి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు శక్తి కార్యక్రమం అమలు కోసం పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పాఠశాలల్లో విద్యార్థులు తమ పాఠశాలలను సురక్షిత, గౌరవ భరితమైన స్థలంగా భావించి, సమానంగా పాల్గొనే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించబడిందని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మీయత భావం (Sense of Be longing) పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లింగ భేదం లేకుండా తరగతులలో, పాఠశాల కార్యకలాపాలలో సమానంగా పాల్గొనడానికి అవ కాశం కల్పించబడుతుందని, ప్రతి విద్యార్థి గౌరవించబడినట్టు, అంగీకరించబడి నట్టు, చేర్చబడినట్టు, మద్దతు లభిస్తున్నట్టు అనుభూతి చెందే వాతావరణాన్ని పాఠశాలల్లో ఏర్పరచడమే దీని లక్ష్య మని అన్నారు. పాఠశాలోని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కూడా తాము గౌరవించబడినప్పుడు, అం గీకరించబడినప్పుడు తమలో ఉత్తమతనం బయటపెడతారని, అదే విధంగా విద్యార్థులకూ అదే అవకాశాన్ని



కల్పించాలని, పాఠశాల వారికో సురక్షిత స్థలంగా అనిపిస్తే మాత్రమే వారు ఉత్సాహంతో తరగతులకు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి దశగా డేటా సేకరణ చేపడుతున్నారని, విద్యార్థుల భావజాలాన్ని అర్థం చేసుకోవడానికి, అవసరాలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడుతోందని, ఇందులో డేటా ఎలా సేకరించాలి, దాన్ని ఎలా విశ్లేషించాలి అనే అంశాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రొడ్డు సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలి

* **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **నగరంలో అవసరమైన రొడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి**
* **అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టెందుకు చర్యలు**
* **పోలీస్ అధికారులతో ఇసుక, మట్టి తరలింపు, సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు వంటి పలు అంశాల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, జూలై 4:(సమయం న్యూస్) : రొడ్డు సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పోలీస్ అధికారులతో ఇసుక, మట్టి తరలింపు, సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు వంటి పలు అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి కరుణాకర్ లతో కలిసి కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నగరంలో ముఖ్యమైన 16 రొడ్ల ను గుర్తించి ట్రాఫిక్ లైట్ ఏర్పాటు, వాహనాల వేగాన్ని నియంత్రణకు అవసరమైన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. మీడియన్ దగ్గర రేడియేషన్ స్టిక్కర్, రొడ్ల పక్కన అవసరమైన సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, అన్నారు. నగరంలో వర్షాల వల్ల నీరు ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్.కె.ఆర్ అధికారులకు సూచించారు. మంథని రొడ్డు, బస్టాండ్ వద్ద రైల్వే స్టేషన్ రొడ్డు లో ఫ్రీ లెఫ్ట్ ఉండేలా లెఫ్ట్ సైడ్ విస్తరణకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భూమి అందుబాటులో ఉందని, పనుల వారం రోజులలో ప్రారంభించాలని అన్నారు. నగరంలోని రోడ్ల పై ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని అన్నారు. మిడియన్ పై ఉన్న మొక్కల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో వ్యూహాత్మకంగా ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర సిసి కేమేరాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని గుర్తించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఈ సిసి కేమేరాలను జిల్లా పోలీసు కమాండ్ కంట్రోలై రూమ్ కు అటాచ్ చేయాలని, ఇక్కడ మంచి ఫలితాలు వస్తే గోదావరిఖని, మంథని లో సైతం అమలు చేయవచ్చని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ లో కొన్ని ఫేక్ దరఖాస్తులు వచ్చాయని వెరిఫై చేయాల్సిందిగా హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, దీనిలో పోలీస్ శాఖ అధికారులు తమ సహకారం అందించాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్/ స్మైల్ కార్యక్రమంలో రెస్క్యూ చేసిన బాల కార్మికులను తప్పనిసరిగా పాఠశాలల్లో జాయిన్ చేయాలని అన్నారు. జిల్లాలో భారీ వర్షాల సమయంలో వాగులు, చెరువుల, నీటి వనరుల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. విపత్తు నిర్వహణ కు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సినియర్ సిటిజన్ యాక్ట్ కేసుల్లో ఆర్.డి.ఓ., తహసిల్దార్ ఆర్డర్ లను క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా పోలీసులు సహకరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి లో సమన్వయం చేసుకోవాలని అన్నారు. మంథని వైపు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులు అందుతున్నాయని, రాత్రి సమయంలో ఎటువంటి ఇసుక తరలింపు అనుమతులు లేవని, జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, ఏసిపి ట్రాఫిక్ శ్రీనివాస్, రవాణా అధికారి రంగా రావు, ఈఈ ఆర్ &బీ భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల వలన ఆస్తిప్రాణ నష్టం జరగకుండా భద్రతా చర్యలు తీసుకోండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి. జులై 4 (సమయం న్యూస్): జిల్లాలో వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమాపక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలీదని యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యా చరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్షన్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్టతను పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. 202223 వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు



రహదారులపై చేరిన సందర్భాలలో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోకలను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గర్భిణీ మహిళలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదలు వచ్చినపుడు విద్యుత్తు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సురక్షిత మంచి నీరు సరఫరా చేయాలని, ముందస్తుగా మంచినీటి పైపులు, కుళాయిలు పరిశీలించి లేకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# సిగాచి పేలుడు ఘటన.. 39కి చేరిన మృతుల సంఖ్య

* పటాన్‌చెరు ఫ్యాక్టరీ పేలుళ్లలో 39కి చేరిన మృతుల సంఖ్య
* ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహారాష్ట్ర కార్మికుడు మృతి
* ఇంకా లభ్యం కాని తొమ్మిది మంది కార్మికుల ఆచూకీ
* నేడు ప్రమాద స్థలాన్ని సందర్శించనున్న ఉన్నతస్థాయి కమిటీ
* ఏడు రోజుల్లో ప్రభుత్వానికి ప్రాథమిక విచారణ నివేదిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య శుక్రవారం నాటికి 39కి చేరింది. పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భీమ్ రావు అనే కార్మికుడు ఈ రోజు మృతి చెందడంతో మృతుల సంఖ్య పెరిగింది. మృతుడు మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని ఈ కమిటీ శుక్రవారం ప్రమాద స్థలాన్ని సందర్శించనుంది. ప్రమాదానికి గల కారణాలను అన్వేషించి, ఏడు రోజుల్లోగా ప్రాథమిక నివేదికను సమర్పించనుంది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 31 మృతదేహాలను గుర్తించామని, మరో తొమ్మిది మంది కార్మికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య తెలిపారు. సహాయక బృందాలు శిథిలాల నుంచి 20 అస్థిపంజర భాగాలను వెలికితీసి, డీఎన్ఏ గుర్తింపు కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు వెల్లడించారు. ఇప్పటికే 95 శాతం డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయిందని ఎస్పీ పరితోశ్ పంకజ్ చెప్పారు. ఇదిలా ఉండగా, గాయపడిన 33 మందిలో 12 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని, వారికి తక్షణ సాయంగా రూ. 1 లక్ష చొప్పున అందించామని సిగాచి పరిశ్రమ యాజమాన్యం ప్రకటించింది. క్షతగాత్రులకు పూర్తి వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. జూన్ 30న టాబ్లెట్లు, క్యాప్సూల్స్ తయారీలో వాడే పౌడర్ తయారుచేసే ఈ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే.

## యశోద ఆసుపత్రిలో కేసీఆర్..
# ఆరోగ్యంపై కేటీఆర్ కీలక ప్రకటన

* అస్వస్థతతో యశోద ఆసుపత్రిలో చేరిన మాజీ సీఎం కేసీఆర్
* ఆరోగ్యం నిలకడగానే ఉందని వెల్లడించిన వైద్యులు
* అధిక షుగర్, తక్కువ సోడియం స్థాయిలు ఉన్నట్టు నిర్ధారణ
* కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణ
* ఆందోళన చెందవద్దని 'ఎక్స్' వేదికగా తెలిపిన కేటీఆర్



తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వల్ప అస్వస్థతతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యశోద ఆసుపత్రి వర్గాలు, ఆయన కుమారుడు కేటీఆర్ వేర్వేరుగా స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో కేసీఆర్‌ను గురువారం సాయంత్రం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచన మేరకు ఆసుపత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక పరీక్షల్లో కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్) స్థాయిలు అధికంగా, సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు తేలిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ మేరకు గురువారం రాత్రి హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశాయి. చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకు కేసీఆర్ వైద్యుల పర్యవేక్షణలో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతారని డాక్టర్ ఎంవీ రావు బులెటిన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంపై కేసీఆర్ తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. సాధారణ వైద్య పరీక్షల కోసమే తన తండ్రి ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ఆయన ఆరోగ్య సూచికలన్నీ (వైటల్స్) సాధారణంగానే ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్న శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలి: అసదుద్దీన్ ఒవైసీ

* 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసిన అసదుద్దీన్ ఒవైసీ
* కేసీఆర్ గారూ.. త్వరగా కోలుకోవాలి అంటూ ట్వీట్
* ఆసుపత్రిలో కేసీఆర్‌ను పరామర్శించిన కవిత



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. రెండు రోజుల క్రితం స్వల్ప అస్వస్థత కారణంగా కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయన త్వరగా కోలుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తదితరులు ఆకాంక్షించారు. వైద్యులకు ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా తీశారు.

**పరామర్శించిన కవిత**

కొంతకాలంగా తండ్రితో దూరంగా ఉంటున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతకుముందు చెప్పారు.




# మహబూబ్‌నగర్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నగరంలోని బోయపల్లి గేట్ వద్ద 6వ నంబర్ బోగి పట్టాలు తప్పినట్లు లోకో పైలట్ గుర్తించి రైలును నిలిపివేశారు. సుమారు 20 మీటర్ల మేర స్లీపర్ (సిమెంటు పట్టాలు)పై రైలు వెళ్లింది. గూడ్స్ రైలు రామగుండం నుంచి తమిళనాడుకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో మహబూబ్‌నగర్ కర్నూలు మార్గంలో 3 గంటలుగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. చెంగల్‌పట్టు, హంద్రీ, మైసూర్, సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. పట్టాలు తప్పిన గూడ్స్ రైలు వద్ద మరమ్మతులు చేపట్టేందుకు కాచిగూడ నుంచి యాక్షన్ రిలీఫ్ ట్రైన్‌ను అధికారులు రప్పించారు.

## ఆసుపత్రి నుంచే కేసీఆర్
# రాజకీయ సమీక్ష.. ప్రజా సమస్యలపై నేతలతో చర్చ

* వైద్య పరీక్షల కోసం యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్
* పరామర్శకు వచ్చిన నేతలతో ప్రజా సమస్యలపై చర్చ
* రాష్ట్రంలో రైతుల ఇబ్బందులు, సాగునీటిపై ప్రధానంగా ఆరా
* యూరియా కొరత, బనకచర్ల అంశంపై నేతల నుంచి ఫీడ్‌బ్యాక్
* సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నేతలు



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరినప్పటికీ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలపై దృష్టిసారించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తనను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన ఆసుపత్రిలోనే సుదీర్ఘంగా చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయనను పరామర్శించేందుకు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు ఆసుపత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించిన కేసీఆర్, రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు, వ్యవసాయ రంగంలోని సంక్షోభం, సాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఆరా తీశారు. ముఖ్యంగా, రైతులకు యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోందని, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి సరిగ్గా లేదని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. నేతలు వెల్లడించిన క్షేత్రస్థాయి వివరాలను కేసీఆర్ ఓపికగా విన్నారు. ప్రస్తుత పరిణామాలపై వారి నుంచి అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

## ఎప్పటికైనా సీఎం అవుతా...
# బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా: కవిత

* కొత్త పార్టీ పెట్టేది లేదు, బీఆర్ఎస్ తనదేనని కవిత స్పష్టీకరణ
* కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను ఏరివేస్తేనే పార్టీకి మనుగడ అని వ్యాఖ్య
* కేటీఆర్‌తో రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందన్న కవిత



రాజకీయాల్లో తన అంతిమ లక్ష్యం ముఖ్యమంత్రి కావడమేనని, పదేళ్లు పట్టినా, ఇరవై ఏళ్లు పట్టినా ఆ ఆశయాన్ని నెరవేర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు కీలక విషయాలు వెల్లడించారు. తాను కొత్త పార్టీ పెట్టబోనని, బీఆర్ఎస్ తన పార్టీ అని స్పష్టం చేస్తూనే, పార్టీ అంతర్గత వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని కూడా ఆమె కనబరిచారు. పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై కవిత తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కొందరు దెయ్యాలు చేరాయని, వారిని పార్టీ నుంచి ఏరివేస్తేనే బీఆర్ఎస్‌కు మనుగడ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. కొందరి వల్లే పార్టీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీగా తన ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేల సహకార లోపమే కారణమని కవిత ఆరోపించారు. కష్టకాలంలో, ముఖ్యంగా ఈడీ కేసు సమయంలో పార్టీ నుంచి తనకు తగినంత మద్దతు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, సోదరుడు కేటీఆర్‌కు మధ్య వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు లేవని, కానీ రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందని కవిత అంగీకరించారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ కావడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉండొచ్చన్న ఆరోపణలపై మాట్లాడుతూ, కేసీఆర్ అలాంటివి చేయించరని, కింది స్థాయి అధికారులే చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తప్పక అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. తన సామాజిక సంస్థ 'జాగృతి'ని మళ్లీ అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తానని, దాని కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తానని ఆమె తెలిపారు.

## బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాలు..
# ఎంపికైన విద్యార్థుల తొలి జాబితా వచ్చేసింది!




తెలంగాణలోని బాసర, మహబూబ్‌నగర్ ఆర్జీయూకేటీల్లో పీయూసీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల తొలి జాబితా విడుదలైంది. ఈ జాబితాను బాసర ఆర్జీయూకేటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 20వేల దరఖాస్తులు రాగా.. తొలి విడతలో 1690 మంది (స్పెషల్ కేటగిరీ సీట్లు మినహాయించి) విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు జులై 7, 8, 9 తేదీల్లో యూనివర్సిటీ క్యాంపస్‌లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆర్జీయూకేటీల్లో ప్రవేశాలకు ఎంపికయ్యారో, లేదో తెలుసుకొనేందుకు విద్యార్థులు తమ అప్లికేషన్ ఐడీ, పుట్టిన తేదీ ఎంటర్ చేసి తెలుసుకోవచ్చు.

**ముఖ్యాంశాలివే..**

* ఎంపికైన వారి జాబితాలో అత్యధిక శాతం (72శాతం) బాలికలు ఉండగా.. బాలురు 28 శాతంగా ఉన్నారు. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులే 88 శాతం మేర సీట్లు సాధించారు.
* నిజామాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు అత్యధికంగా 297 మంది ఆర్జీయూకేటీల్లో ప్రవేశాలకు ఎంపిక కాగా.. జయశంకర్ జిల్లా నుంచి ఒక్కరు మాత్రమే ఎంపికయ్యారు.
* కౌన్సెలింగ్ ఇలా.. జులై 7న ఒకటో నంబర్ నుంచి 564 వరకు; 8వ తేదీన 565 నుంచి 1128 వరకు; 9న 1129 నుంచి 1690 నంబర్ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ చేపడతారు.
* ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లతో నిర్దేశించిన తేదీల్లో ఇచ్చిన సమయానికే హాజరు కావాలి. కౌన్సెలింగ్‌కు హాజరు కాకపోతే ప్రవేశం పొందే అవకాశం కోల్పోతారు.
* మొదటి దశ కౌన్సెలింగ్ తర్వాత మిగిలి ఉన్న సీట్ల కోసం వెయిటింగ్ లిస్ట్‌ను విడుదల చేస్తారు.
* ఈ రెండు ప్రాంగణాల్లో (బాసర, మహబూబ్‌నగర్) ప్రవేశాలకు మొత్తంగా 19,967 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 19,877 చెల్లినవని అధికారులు వెల్లడించారు. దరఖాస్తుదారుల్లో 19,701 మంది స్థానికులు, 176మంది స్థానికేతరులు ఉన్నారు.
* ప్రభుత్వ పాఠశాలల నుంచి 8241 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. ప్రైవేటు స్కూల్స్ నుంచి 3,985, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 7075, గ్లోబల్ కేటగిరీలో పూర్తి కాని సీట్ల కోసం ఆసక్తి కలిగిన వారి నుంచి 1670 దరఖాస్తులు వచ్చాయి.
* ఏవైనా సందేహాలు ఉంటే 7382595661, 8008595661, 9052595661, ఇమెయిల్ admissions@rgukt.ac.in ద్వారా అధికారులను సంప్రదించవచ్చు.

## నా సక్సెస్ సీక్రెట్ అదే: శుభ్‌మన్ గిల్



భారత జట్టు యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించాడు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న టెస్టులో అద్వితీయమైన డబుల్ సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. మొత్తం 269 పరుగులు సాధించి, టెస్టుల్లో భారత కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ (254 నాటౌట్) రికార్డును అధిగమించాడు. గిల్ అద్భుత ఇన్నింగ్స్ ఫలితంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇలా తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడిన అనంతరం శుభ్‌మన్ గిల్ తన విజయం వెనుక ఉన్న రహస్యాన్ని పంచుకున్నాడు. "కొంతకాలంగా పరుగుల ఒత్తిడితో బ్యాటింగ్‌ను ఆస్వాదించలేకపోయాను. ఈ సిరీస్‌లో ఆ ఒత్తిడిని పక్కనపెట్టి, చిన్నప్పుడు ఆడినట్లుగా స్వేచ్ఛగా ఆడాలనుకున్నాను. అదే నాకు బాగా కలిసొచ్చింది" అని గిల్ తెలిపాడు. తన బేసిక్ మూవ్స్, సెటప్‌పై దృష్టి సారించడం కూడా ఫామ్‌లోకి రావడానికి దోహదపడిందని వివరించాడు. తొలి రోజు ఆటలో పరుగులు చేయడానికి కాస్త ఇబ్బంది పడినప్పుడు, గౌతమ్ గంభీర్‌తో మాట్లాడానని గిల్ వెల్లడించాడు. "వికెట్ బాగున్నప్పుడు క్రీజులో కుదురుకుంటే, ఎంతసేపైనా బ్యాటింగ్ చేయాలని, సులభంగా వికెట్ చేజార్చుకోకూడదని నిర్ణయించుకున్నాను. గత మ్యాచ్ అనుభవం నాకు ఈ విషయంలో ఉపయోగపడింది" అని అన్నాడు.

## అప్పుడు హేళన.. ఇప్పుడు ప్రశంసలు..
# గుకేశ్ దెబ్బకు దిగొచ్చిన కార్ల్‌సన్!

* గ్రాండ్ చెస్ టోర్నీలో కార్ల్‌సన్‌పై గుకేశ్ అద్భుత విజయం
* టోర్నీకి ముందు గుకేశ్‌ను బలహీన ఆటగాడిగా పేర్కొన్న కార్ల్‌సన్
* ఓటమి తర్వాత గుకేశ్ ఆటను ప్రశంసలతో ముంచెత్తిన ప్రపంచ నం.01
* గుకేశ్ చేతిలో గట్టి శిక్ష పడిందంటూ కార్ల్‌సన్ వ్యాఖ్య
* విజయం క్రెడిట్ మొత్తం గుకేశ్‌దేనని హుందాగా అంగీకారం




తాను బలహీనమైన ఆటగాడిగా అభివర్ణించిన భారత చెస్ సంచలనం దొమ్మరాజు గుకేశ్ చేతిలోనే ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు పరాభవం ఎదురైంది. క్రొయేషియా వేదికగా జరుగుతున్న గ్రాండ్ చెస్ టోర్నమెంట్ ర్యాపిడ్ విభాగంలో గుకేశ్ అద్భుత విజయాన్ని నమోదు చేశాడు. ఈ ఓటమి అనంతరం కార్ల్‌సన్ స్పందిస్తూ, 18 ఏళ్ల గుకేశ్ చేతిలో తనకు గట్టి శిక్ష పడిందని అంగీకరించడం విశేషం. ఈ మ్యాచ్ గురించి కార్ల్‌సన్ మాట్లాడుతూ.. "ఈ టోర్నీలో నేను చాలా చెత్తగా ఆడాను. ఇప్పుడు గుకేశ్ చేతిలో గట్టి దెబ్బ తగిలింది. మొదట నేను మంచి స్థితిలోనే ఉన్నా అనుకున్నాను. కానీ గుకేశ్ తన అవకాశాలను తానే సృష్టించుకున్నాడు. నాకు సమయం తక్కువగా ఉండటంతో ఒత్తిడిని తట్టుకోలేకపోయాను. అతను చాలా మంచి ఎత్తులు వేశాడు. నాకు ఒకటి రెండు అవకాశాలు వచ్చినా నిలబెట్టుకోలేకపోయాను" అని వివరించాడు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గుకేశ్ ఆటతీరును తక్కువగా అంచనా వేస్తూ కార్ల్‌సన్ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే, ఇప్పుడు అదే గుకేశ్‌పై ప్రశంసలు కురిపిస్తూ, "ఈ విజయం క్రెడిట్ మొత్తం గుకేశ్‌దే. అతను చాలా అద్భుతంగా ఆడాడు" అని తన ఓటమిని హుందాగా అంగీకరించాడు.

## కుమారులతో పవన్ కల్యాణ్.. ఫొటో వైరల్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కుమారులతో ఉన్న ఫొటో వైరల్‌గా మారింది. పెద్ద కుమారుడు అకీరా నందన్, చిన్న కుమారుడు మార్క్ శంకర్‌లతో కలిసి శుక్రవారం ఆయన మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. 'తండ్రీ తనయులు' అనే క్యాప్షన్‌తో ఫ్యాన్స్ దీన్ని పంచుకుంటున్నారు. మంగళగిరి చేరుకున్న పవన్ అధికారులతో, పార్టీ ప్రతినిధులతో కలిసి ముఖ్యమైన విషయాలపై చర్చించారు. అనంతరం మార్కాపురం నియోజకవర్గం పర్యటనకు బయలుదేరారు. నేడు మార్కాపురం నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. జలజీవన్ మిషన్ కింద రూ.1,290 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

## ఓటీటీలోకి సైన్స్ ఫిక్షన్ మూవీ..
## 'కలియుగం' స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ మూవీ 'కలియుగం'. ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'సన్‌నెక్స్ట్' నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2064లో ప్రపంచం ఎలా ఉంటుందన్న ఐడియాతో దర్శకుడు ప్రమోద్ సుందర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. థియేటర్లలో మేలో విడుదలైంది. 2064లో ధనవంతులు ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారు. అందులో అడుగుపెట్టాలని మిడిల్‌క్లాస్ వారు కొందరు కలలు కంటుంటారు. అలా వెళ్లిన శక్తి, భూమి అనే ఇద్దరు వ్యక్తుల పరిస్థితేంటి? అన్నది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. జయప్రకాశ్ రెడ్డి, మీనాక్షి దినేశ్ జంటగా నటించిన కన్నడ సినిమా 'కర్కి'. పవిత్రన్ తెరకెక్కించిన ఈ డ్రామా మూవీ కూడా 'సన్‌నెక్స్ట్'లో ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

**స్ట్రీమింగ్ అవుతున్న చిత్రాలు..**

ఈ వారాంతం ప్రేక్షకులకు వినోదం పంచేందుకు ఇప్పటికే రెండు సినిమాలు ఇదే ఓటీటీలో రిలీజ్ అయ్యాయి. అవే.. 'జగమెరిగిన సత్యం', 'మద్రాస్ మ్యాట్నీ'. అవినాశ్ వర్మ, ఆద్యా రెడ్డి జంటగా తిరుపతి పాలే తెరకెక్కించిన రొమాంటిక్ థ్రిల్లర్ 'జగమెరిగిన సత్యం'. మధ్యతరగతి కుటుంబం ఇతివృత్తంగా రూపొందిన సినిమా 'మద్రాస్ మ్యాట్నీ'. సత్యరాజ్, కాళీ వెంకట్ తదితరులు నటించారు.

# సినిమా

## ఆల్ టైమ్ రికార్డ్



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుంది. బాబీ దేవోల్, అనుపమ్‌ఖేర్, సత్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అయితే తాజాగా రిలీజ్ చేసిన ఈ సినిమా ట్రైలర్ సరికొత్త రికార్డు సృష్టించింది. విడుదలైన కొన్ని గంటల్లోనే మిలియన్ల వ్యూస్ సాధించి సెన్సేషన్ క్రియేట్ చేసింది. సౌత్ ఇండియాలో ఇప్పటివరకు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ట్రైలర్(44.67 మిలయన్ వ్యూస్) టాప్‌లో ఉండగా.. దానిని హరిహర వీరమల్లు బ్రేక్ చేసింది. తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్ వ్యూస్ (అన్ని భాషల్లో కలిపి 61.7 మిలయన్ల వ్యూస్) సొంతం చేసుకుంది. దీంతో సోషల్ మీడియా వేదికగా పవన్ ఫ్యాన్స్ రెచ్చిపోతున్నారు. 'ఆల్ టైమ్ రికార్డ్' హ్యాష్ ట్యాగ్‌ను ట్రెండ్ చేస్తున్నారు. ఇక ఇందులో పవర్ ఫుల్ వీరమల్లుగా యోధుడి పాత్రలో తన డైలాగులతో పవన్ ఆకట్టుకుంటున్నాడు. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. సుమారు 250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈచిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్‌పతాకంపై దయాకర్ నిర్మిస్తున్నాడు.

## లాల్ స్టైలింగ్



హెబ్బా పటేల్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. 'అలా ఎలా' చిత్రంతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ .. కుమారి 21 ఎఫ్ తో భారీ విజయం సాధించింది. ఆ తర్వాత ఈడో రకం ఆడో రకం, ఎక్కడికి పోతావ్ చిన్నవాడా, నాన్న నేను బాయ్ ఫ్రెండ్స్ వంటి హిట్ చిత్రాలు చేసింది. ఈ క్రమంలో చేసిన 24 కిస్సెస్ మూవీ హెబ్బా ఇమేజ్ ను కొంత డ్యామేజ్ చేసింది. అయినప్పటికీ ఒరేయ్‌బుజ్జిగా, తెలిసినవాళ్లు, అలా నిన్ను చేరి, హనీమూన్ ఎక్స్‌ప్రెస్‌వంటి అడపాదడపా మూవీలు చేస్తూనే ఉంది. తాజాగా ఈబ్యూటీ 'శక్తిమతి' ప్రాజెక్ట్ లో బిజీగా ఉంది. డి. రామకృష్ణ తెరకెక్కిస్తున్న ఈమూవీని ఆగస్టులో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారు. వీఎఫ్ ఎక్స్ ఆధారిత సన్నివేశాలతో కూడిన ఈ పీరియాడిక్ థ్రిల్లర్‌లో హెబ్బా పటేల్ ప్రముఖ పాత్రలో కనిపించనుంది. అయితే సోషల్ మీడియాలో గ్యాప్ లేకుండా గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది హెబ్బా. లేటెస్టుగా ట్రెడిషనల్‌శారీలో కనిపించి కుర్రాళ్లకు షాక్ ఇచ్చింది. అభరణాలు, ఎరుపు చీర, చెవిపోగులు, బంగారు ఎంబ్రాయిడరీతో మరింత అందంగా మెరిసిపోతుంది. మనోహరమైన వ్యక్తిత్వం, సహజ సౌందర్యంతో ప్రశంసలు అందుకుంటోంది. ఈఫొటోలకు 'లాల్ స్టైలింగ్' క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ పిక్స్‌ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## సెప్టెంబర్‌లో స్పిరిట్ ?




యంగ్‌రెబల్‌స్టార్‌ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్నాడు. 'ది రాజా సాబ్' మూవీ చిత్రీకరణ చివరి దశలో ఉండగా హను రాఘవపూడితో 'ఫౌజీ' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రెండు చిత్రాలు కూడా వేర్వేరు జోనర్లలో తెరకెక్కుతుండటంతో ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాల తర్వాత ప్రభాస్, డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో 'స్పిరిట్' సినిమా తెరకెక్కనుంది. ఈ మూవీ ప్రకటన వెలువడిన క్షణం నుంచే అభిమానుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఇందులో ప్రభాస్ తన కెరీర్‌లో తొలిసారి ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. అయితే ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ లో పట్టాలెక్కించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఎప్పుడెప్పుడు ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ వస్తాయా అని మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమాకు హర్షవర్ధన్‌రామేశ్వర్ మ్యూజిక్‌అందిస్తున్నాడు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.